మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

శుక్రవారం, అక్టోబర్ 20, 2023 పేజీలు :





## కిట్స్ వరంగల్‌లో తక్షణ విడుదల కోసం

# ట్రాఫిక్ అవేర్‌నెస్ సెషన్

**హసన్‌పర్తి, అక్టోబర్ 19, మనం న్యూస్ :** కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చే విజయవంతం అయిన "ట్రాఫిక్ అవేర్‌నెస్ కార్యక్రమం" కమ్యూనిటీని శక్తివంతం చేస్తుంది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి అన్నారు. కిట్స్ వరంగల్ సివిల్ సెమినార్ హాల్లో రహదారి భద్రత కోసం సంఘం సభ్యులు, నిపుణులు, గౌరవ వ్యక్తులను ఒకచోట చేర్చి లో ఇటీవల నిర్వహించిన "ట్రాఫిక్ అవేర్‌నెస్ సెషన్" అద్భుతమైన విజయాన్ని సాధించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఇట్టి ప్రోగ్రాం ను కిట్స్ వరంగల్ స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ యొక్క ఎన్ఎస్ఎస్ క్లబ్ వారు హన్మకొండ ట్రాఫిక్ పోలీసుల సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి ఎం భోజరాజు మాట్లాడుతూ సహకార చొరవ రహదారి భద్రత సమస్యలను పరిష్కరించడం, ట్రాఫిక్ ఆంక్షల అవగాహనను ప్రోత్సహించడం, విద్యార్థులు, అధ్యాపకులు, సంబంధిత పౌరులను ఏకం చేయడం ద్వారా అందరికీ సురక్షితమైన రహదారుల నడవడిక ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతోపాటు బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలన్నారు.

డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ వి శంకర్ మాట్లాడుతూ సెషన్ యొక్క పరివర్తన శక్తిని, రహదారిపై జీవితాలను రక్షించడంలో విద్య యొక్క పాత్రను ప్రశంసించారు. ఎం నరసింహారావు సమాజాభివృద్ధిలో ఇటువంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను హైలైట్ చేసి చూపారు. ఈ కార్యక్రమంలో కిట్స్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ సతీష్ చంద్ర సామాజిక అవగాహన పట్ల పోలీస్ లు చూపిన అంకితభావాన్ని ప్రశంసించారు. ట్రాఫిక్ పోలీసు విభాగం సీతారెడ్డి, కె సుజాత ట్రాఫిక్ నిర్వహణ, నిబంధనలను పాటించాల్సిన ఆవశ్యకతపై అవగాహన విద్యార్థుల కు అధ్యాపకులకు కల్పించారు.ట్రాఫిక్ పోలీసు విభాగం కె రవీందర్ రెడ్డి

-మిగతా 2లో

## బతుకమ్మ దసరా ఉత్సవాల ఏర్పాట్లను

# పరిశీలించిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** కాశిబుగ్గ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద జరగనున్న బతుకమ్మ దసరా ఉత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ కాశిబుగ్గ దసరా ఉత్సవ కమిటీ ఉత్సవాల కోసం పడ్డ శ్రమ అనిర్వచనీయమైనదని గతంలో 'ఓ' సిటీలో బతుకమ్మ వేడుకలు జరిగేవని 'ఓ' సిటీలో బతుకమ్మ వేడుకలు జరగాలి అంటే అక్కడ వారి అనుమతులు తీసుకోవాల్సి వచ్చేదని ప్రతి ఏటా వచ్చే ఏడాది ఇక్కడ ఉత్సవాలు జరపము అని రాసి ఇవ్వాల్సి వచ్చేదని 2021 సంవత్సరంలో అక్కడి వాళ్ళని స్వయంగా తానే ఉత్తరం రాసి ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమస్యకి శాశ్వత పరిష్కారం చూపి పండుగను స్వేచ్ఛగా ఆడపడుచులు అందరూ సంతోషంగా జరుపుకోవాలని తన వ్యక్తిగతంగా 40 లక్షల రూపాయలు వెచ్చించి 15 రోజుల్లో మొరంతో ఈ ప్రాంతమంతా నింపి బతుకమ్మ దసరా పండుగను జరుపుకునే విదంగా ఏర్పాట్లు

-మిగతా 2లో



-ఇసుక రాంపుల్లో నిబంధనలకు పాతర...
-కొనసాగుతున్న అక్రమ దందా
-నిద్రావస్థలో రెవిన్యూ, మైనింగ్ శాఖలు..

# అందినకాడికి తోడేద్దాం

**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 19, మనం న్యూస్ :** ఇసుకాసురుల ఆగడాలకు అంతే లేకుండా పోతోంది. నిబంధనలకు పాతరేస్తు గోదారమ్మ సాక్షిగా అక్రమ దందా విచ్చలవిడిగా కొనసాగుతోంది. అదేమని ప్రశ్నించే నాధుడే కరువు అవ్వడంతో రేసింగ్ కాంట్రాక్టర్లు అక్రమాలకు తెర లేపారు. ఈ అక్రమ ఇసుక దందా వ్యవహారంలో రేసింగ్ కాంట్రాక్టర్ల అడుగులకు మడుగులు వత్తుతూ సొసైటీ సభ్యులు కీలుబొమ్మలుగా మారారు. పట్టపగలే నిబంధనలకు పాత రేస్తు గోదావరి నదిలో భారీ యంత్రాలతో ఇసుకను లోడింగ్ చేసి డంపింగ్ ప్రాంతానికి యదేచ్చగా తరలించేస్తున్నారు. ఇసుక ర్యాంపులను పర్యవేక్షించాల్సిన రెవి న్యూ మైనింగ్ శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడంతో అక్రమార్కుల ఆగడాలకు అంతే లేకుండా పోతోంది. కొందరు అధికారులను, రాజకీయ నాయకులను, కొందరు మీడియా ప్రతినిధులను తమకు అనుకూలంగా మలు చుకుని ఇసుక దోపిడీకి రేసింగ్ కాంట్రాక్టర్లు పూనుకున్నారు. ఇంకేముంది తమ ఆగడాలకు అడ్డే లేదంటూ విచ్చలవిడిగా గోదావరి నదిలో ఇసుకను తోడేళ్లలా తోడేస్తున్నారు.

-మిగతా 2లో



## శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ పోచమ్మమైదాన్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** వరంగల్ దేశాయిపేటలో బిఆర్ఎస్ నాయకులు గోపన్న నివాసంలో జరిగిన శుభకార్యానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గురువారం హాజరైనారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఉన్నారు.

## దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే నరేందర్




**వరంగల్ టౌన్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** క్రిస్టియన్ కాలనీకి చెందిన పుల్ల సైమన్ దశదిన కర్మకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై వారి చిత్రపటం వద్ద నివాళులర్పించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్దించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఉన్నారు

## చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ టౌన్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** వరంగల్ అబ్బనికుంట ప్రాంతానికి చెందిన ఉద్యకారుడు, ఉద్యమకాలం నుండి కేసీఆర్ వీరాభిమాని ఇప్పకాయల రాజుకుమార్ గుండెపోటుతో మరణించంగా ఎమ్మెల్యే నరేందర్ వారి నివాసానికి వెళ్లి రాజుకుమార్ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థికసాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ చింతాకుల అనిల్, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు గడ్డమీది రాజేష్, రాంకి యాదవ్,ఆవుల రమేష్, మార్గం కిషోర్, గడ్డమీది సుధాకర్, గుల్లపెల్లి సుధాకర్ నరిశెట్టి రాజు, రాహుల్ ఆంటోనీ, యకంబారం, పల్లెపు శ్రీకాంత్, బిలాల్, అంకిష్ తదితరులు ఉన్నారు.

## అక్టోబర్ 21న దుబాయ్‌లో థాంక్స్ గివింగ్ అండ్ రివైవల్ మీటింగ్

శ్రీనగర్ కాలనీ, అక్టోబర్ 21, మనం న్యూస్ : దుబాయ్ స్కాలర్ స్కూల్ బాస్కెట్ బాల్ గ్రౌండ్ లులు హైపర్ మార్కెట్ వెనుకాల ఐక్యూసియాస్ దుబాయ్ లో అక్టోబర్ 21 న సాయంత్రము 6 గంటలకు క్రైస్ట్ వర్షిప్ సెంటర్ దుబాయ్ మొదటి వార్షికోత్సవ ఉత్సవాలు, థాంక్స్ గివింగ్ అండ్ రివైవల్ మీటింగ్ జరుగునని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా దైవజనులు డాక్టర్ జాన్ వెస్లీ, సిస్టర్ బ్లెస్సీ వెస్లీ హాజరవుతారన్నారు. ఆహుతులకు రవాణా సౌకర్యము కలదని, డిన్నర్ అరెంజ్ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.




# అందిన కాడికి తోడేద్దాం...

**మొదటి పేజీ తరువాయి...** ఇసుక సొసైటీల మాటల యదేచ్ఛగా ఇసుక దోపిడీకి పాల్పడుతున్న వ్యవహారంలో ఇప్పటికే అనేకమంది భాగస్వాములై సదరు రేసింగ్ కాంట్రాక్టర్ల ద్వారా లబ్ధి పొంది తమకేమీ పట్టనట్లు మిన్న కుండిపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. పర్యావరణ పరిరక్షణ నిబంధనలను ఏమాత్రం పాటించకుండా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను లెక్కచేయకుండా సదరు రేసింగ్ కాంట్రాక్టర్లు చేస్తున్న అక్రమ ఇసుక దోపిడీపై ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదులు వెళ్లిన పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు విమర్శిస్తున్నారు. తమ అక్రమ ఇసుక దందాను కొనసాగించే క్రమంలో కొందరు రేసింగ్ కాంట్రాక్టర్లు ఇసుక ర్యాంపుల వద్ద ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మరి సిసీ పక్కి లో ఇసుక దోపిడీకి పాల్పడుతూ ఏజెన్సీలోని సంపదను దోచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ వ్యవహారాలకు అడ్డు వచ్చిన వారిని బెదిరింపులకు పాల్పడుతూ, అవసరమైతే స్థానికులైన ఇసుక సొసైటీ సభ్యుల ద్వారా బెదిరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ దందాకు బరితెగించిన రేసింగ్ కాంట్రాక్టర్లు కొందరు విచ్చలవిడి ఇసుక దోపిడీ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని ఆరోపణలు సైతం ఉన్నాయి. టిఎస్ఎండిసి తమకు కేటాయించిన ఇసుక సేకరణ కంటే అధికంగానే గోదావరి నుండి ఇసుకను సేకరించి అక్రమంగా తప్పుడు వేబిల్లులతో ఇసుకను ఈ ప్రాంతం నుండి దొంగతనంగా తరలిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇసుక సొసైటీ కి సంబంధించిన సభ్యులకు లక్షల్లో నగదును ముట్టజెప్పి, గ్రామాల్లో వారికి అడ్డొచ్చిన వారిని లొంగదీసుకుని, రేసింగ్ కాంట్రాక్టర్లు భారీ ఎత్తున ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారు. ఏజెన్సీలోని గోదావరి తీరంలో ఇప్పటికే కోట్లాది రూపాయల విలువైన ఇసుకను కొందరు రేసింగ్ కాంట్రాక్టర్లు అక్రమంగా తరలించారు అనే విమర్శలు ఉన్నాయి. గోదావరి నది నుండి సేకరించి విక్రయించడానికి ఈ నెలాఖరులోగానే గడువు ముగియనుండడంతో అందిన కాడికి దోచుకోవడానికి రేసింగ్ కాంట్రాక్టర్లు నేరుగా యంత్రాలను గోదావరిలో పెట్టి అక్రమాలకు తెర లేపారు. గోదారమ్మ సాక్షిగా జరుగుతున్న అక్రమ ఇసుక దందా వ్యవహారంపై ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి, చట్టాలను కాపాడి, ఇసుక దోపిడీని అరికట్టాలని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. మండలంలోని వీరభద్రవరం, మొట్లవానిగూడెం మరికల ఇసుక ర్యాంపుల్లో జరుగుతున్న అక్రమ ఇసుక తరలింపు ఆహారాలపై బిజినెస్ అధికారులు సైతం దాడులు నిర్వహిస్తే అక్రమాల బండారం బయటపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కిట్స్ వరంగల్‌లో తక్షణ విడుదల కోసం ట్రాఫిక్ అవేర్‌నెస్ సెషన్






**మొదటి పేజీ తరువాయి.....** భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఆచరణాత్మక డ్రైవింగ్ చిట్కాలను పంచుకున్నారు. రోడ్డు భద్రతలో ప్రొఫెషనల్ డ్రైవింగ్ శిక్షణ ప్రాముఖ్యతపై జె శ్యామ్ మారుతి చర్చించారు. ఎన్ఎస్ఎస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్ సాయిరామ్ రెడ్డి ఈ కార్యక్రమానికి సహకరించి, సమాజ కార్యక్రమాల్లో విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి ఎం భోజరాజు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ వి శంకర్, అసోసియేట్ డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఎం నరసింహారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు డాక్టర్ సిహెచ్ సతీష్ చంద్ర, సీఐ ట్రాఫిక్ సీతారెడ్డి, కె సుజాత, జె శ్యామ్ మారుతి, ఎస్ సాయిరామ్ రెడ్డి, హెడ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఫిట్నెస్ డాక్టర్ డి ప్రభాకర చారి, కిట్స్ వరంగల్ స్టూడెంట్ వాలంటీర్ లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

## బతుకమ్మ దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నరేందర్

**మొదటి పేజీ తరువాయి.....** చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంత అక్క చెల్లెళ్లకు, ప్రజలకు ఈ స్థలం పెద్ద ఆస్తి అని 27 కోట్లతో చిన్న వడ్డేపల్లి బండ్ అభివృద్ధి జరుగుతుందని బండ్ సుందరికరించి, పిల్లలకు ఆటస్థలంగా ఈ స్థలం ఉపయోగపడుతుందన్నారు. 36 ఏండ్ల నుండి దసర ఉత్సవ కమిటీ పోరాటం ఎనలేనిది వారు అహర్నిశలు శ్రమించారని తాను వారి వెంట ఉండి సహకారం అందించానన్నారు. భవిష్యత్ లో ఈ బతుకమ్మ ప్రాంగణాన్ని పెద్ద ఆస్తి గా ఈ ప్రాంత ప్రజలకు నిలబెడతానన్నారు. నియోజకవర్గ ఆడపడుచులంతా బతుకమ్మ,దసరా పండుగ సంతోషంగా జరుపుకోవాలని పండుగకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ముందస్తు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, దసరా ఉత్సవ కమిటీ, ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## రాజ రాజేశ్వరిగా భద్రకాళి అమ్మవారు



**వరంగల్ కల్చరల్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** నగరంలోని ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవాలయంలో అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాలు ఐదవ రోజుకు చేరాయి ఉదయం నాలుగు గంటలకు అర్చకులు నిత్యాహికం నిర్వర్తించి అమ్మవారిని లలిత మహా త్రిపుర సుందరిగా అలంకరించడానికి అంగీకర ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే మంత్రాలకు అధిష్టాన దేవత అయిన రాజరాజేశ్వరి గా అలంకరించడంలోని నేపథ్యం ఈరోజు అమ్మవారికి స్కందమాత క్రమం బోధ యన మహర్షి ప్రోక్త నవరాత్ర కల్పాన్ని అనుసరించి పూజ ఆరాధనలు జరిపారు ఉదయం పల్లకి సేవ సాయంకాలము శేష వాహన సేవ జరిపారు పల్లకి సేవలో అమ్మవారిని దర్శించిన భక్తులకు సమస్త భోగాలు కలుగుతాయని శేష వాహనంపై సేవింపబడిన అమ్మవారిని దర్శించడం వల్ల యోగ సిద్ధి కలుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకలు శేషు తెలిపారు అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు భద్రకాళి ఆలయ ఈవో శేషు భారతి అన్ని ఏర్పాట్లు చేశారు అమ్మవారిని దర్శించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర జోన్ అడిషనల్ సెంట్రల్ ప్రావిడెంట్ కమిషనర్ విశాలి దయాల్ రీజినల్ పిఎఫ్ కమిషనర్ వరంగల్ ప్రణీత్ జోషి రవికుమార్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు ప్రతిరోజు జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో కళాకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు భక్తులను ఆహ్లదపరిచాయి ఉదయం నుండి సాయంకాలం వరకు భక్తుల సందడితో ఆలయ ప్రాంగణమంతా కలకలలాడింది సాయంకాలం విద్యుత్ దీపాలతో పండుగ వాతావరణం నెలకొంది.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, అక్టోబర్ 19, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీ లో మాజీ ఆర్మీ సైనికుడు ఐత యాకయ్య ఇటీవల గుండె పోటుతో మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సహాయం

**రాయపర్తి, అక్టోబర్ 19, మనం న్యూస్ :** రాయపర్తి మండలం అయితే చదువుకున్న విద్యార్థులు 92 93 బ్యాచ్ ఆయన అకాల మరణానికి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ గురువారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించినట్లు గాదె రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలోపూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పొరపాటు రవీందర్రెడ్డి చెరుకు రవి, యూసుఫ్ , మహబూబ్ రెడ్డి కుమారస్వామి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు సోనియా గాంధీ 6 పథకాల ప్రచారం



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** వెల్ది గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా సోనియా గాంధీ ప్రకటించిన 6 పథకాలను గడప గడపకు తెలుపుతూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ఇప్పుడున్నటువంటి మోడల్ స్కూలుకు పునాది వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని, కోమళ్ళ నుండి వెల్ది గ్రామానికి మెటల్ రోడ్డు చేసిన ఘనత, రెండు అంగన్వాడి సెంటర్లు, రెండు కమ్యూనిటీ హాల్స్, హైస్కూలు, ప్రైమరీ స్కూల్ లకు అదనపు గదిలో నిర్మాణం, గ్రంథాలయం, పశు వైద్యశాల, ఇవే కాకుండా ఇందిరమ్మ ఇండ్లు, సిసి రోడ్లు, అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగాయని తెలిపారు. ఈ 10 సంవత్సరాల కాలంలో గత కొంతకాలంగా ఎస్సీ కాలనీకి పోయే చెక్ డ్యాములు నిర్మించాలని పలుమార్లు కోలినప్పటికీ ఇప్పటివరకు ఎమ్మెల్యే గాని, ఎమ్మెల్సీ గాని దాన్ని పట్టించుకున్న నాధుడే లేదని, అలాగే ఎస్సీ కమ్యూనిటీ హాల్ కావాలని కోరినప్పటికీ ఇంతవరకు చేయలేదని, ఏదైనా అభివృద్ధి చేశామంటే అది కాంగ్రెస్ పార్టీ వాళ్ళనే జరిగిందని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, లింగాల జోగారెడ్డి, మండలాధికార ప్రతినిధి జీడికంటి రాజ్ కుమార్, లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ పేర్నే ఉష, రచ్చ సోమనాథ్, పిఎసిఎస్ డైరెక్టర్ మేడిపల్లి వెంకటేశ్వర్లు, పెండ్లి లావణ్య, సుధాకర్, కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు రాసమల్ల యాదగిరి, బత్తిని మల్లేష్, నరసయ్య, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ముదిరాజులు సంఘటితం కావాలి

### మండల అధ్యక్షులు నీలా ఆగయ్య



**రఘునాథపల్లి, అక్టోబర్ 19, మనం న్యూస్ :** ముదిరాజులు సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల కమిటీ అధ్యక్షులు నీలా ఆగయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముదిరాజ్ సమస్యలపై ఆయన మాట్లాడారు. అంతకు ముందుగా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నీల ఆగయ్య, (అశ్వరావు పల్లి) ఉపాధ్యక్షులుగా మొగిలి బిక్షపతి, పండుగ చందర్, ముప్పిడి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గూడెల్లి సురేష్ (గబ్బెట), ప్రధాన కార్యదర్శిగా మడికంటి మధు (ఎల్లారెడ్డిగూడెం) కార్యదర్శులుగా షాగరాజు, చెన్నబోయిన వెంకట్ రాజు, ప్రచార కార్యదర్శిగా కురాకుల మధు, ట్రెజరర్ గా చిన్నబోయిన రాంప్రసాద్, ఎలబోయిన వెంకటేష్, అదేవిధంగా డైరెక్టర్లుగా నీల యాదగిరి, మారబోయిన రవి, కొమరయ్య, దాసరి కృష్ణమూర్తి, తిరుమల్ తదితరులను నూతన కమిటీలో సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా జిల్లా యూత్ అధ్యక్షులు ముప్పిడి మల్లేశం, మండల యూత్ అధ్యక్షులు దుస్స పరశు రాములు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, చీఫ్ ప్రమోటర్ నీల రాజు, జిల్లా డైరెక్టర్ బోళ్ళ శంకర్, పిట్టల రాజు, నిమ్మల స్వామి, మడి కంటి కుమారస్వామి, గంగరపోయిన ఉప్పలయ్య, ఆగయ్య, గోపాల్, తరాల చంద్రబాబు, ఎంపీటీసీ శ్రీను, మధు, లక్ష్మణ్, చందర్, వెంకన్న, కృష్ణ ప్రసాద్, గూడెల్లి మహేష్ యాదగిరి తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

### -అధికారంలోకి రాగానే ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ దొంతి



**నర్సంపేట, అక్టోబర్ 19, మనం న్యూస్ :** నర్సంపేట నియోజవర్గంలో ప్రజలకి సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుండి 150 కుటుంబాల ప్రజలను కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా వచ్చిన వారిని ఆహ్వానించడం జరిగిందన్నారు. అనంతరం మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడితే నిధులు నీళ్లు, నియామకాలు వస్తాయనుకుంటే మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ ప్రజల ప్రతి ఒక్కరిపై అప్పు ఉండేలా తీర్చిదినా ఘనత కల్వకుంట్ల కుటుంబాన్ని దక్కిందని అన్నారు. పది సంవత్సరాలు పరిపాలన చేసి నిధులు లేవు నీళ్లు లేవు ఉద్యోగాలు లేవు కానీ కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు నింపుకొని నిరుద్యోగులను రోడ్ల పైన పడేసిన ఘనత కేసర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టో లో హామీలు ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చక ప్రజల ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాలను అధికారులు రాగానే వందరోజులలో అమలు చేస్తామని అన్నారు. ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లులో భాగంలో ఆరు లక్షలు ఇస్తూ స్థలం లేని వారికి స్థలం కేటాయించి ఇండ్లను నిర్మించడం జరుగుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ అధికార రాగానే రెండు లక్షల ఉద్యోగాలను ఏకకాలంలో పూర్తి చేస్తామని, కల్యాణ లక్ష్మి భాగంగా లక్ష రూపాయలు తులం బంగారంను అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదు ఇచ్చిన మాట నెరవేరుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరినవారిలో కొంతమంది పేర్లు యాకుబెల్లి, కుమార్ వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, కాసిం, శ్రీశైలం, మహేందర్, యాకూబ్, షరీఫ్ తోపాటు 150 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి ఎంపీటీసీలు పుల్యా నాయక్, మురళి, విజకర్, లాలు, ఉపేందర్, రాజు, సాగర్, బిక్షం రెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట పట్టణంలో రోడ్డు ప్రమాదం




**వర్ధన్నపేట, అక్టోబర్ 19, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి ఇద్దరికీ గాయాలయ్యాయి ఒకరీ పరిస్థితి విషమంగా ఉంది స్థానికులు అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించారు.

## బీఆర్ఎస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం నాయకులు



**మల్హర్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** మల్హర్ మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు గురువారం బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. వీరందరికీ బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో కారుపాకల శంకర్ ఆకుల నారాయణ బువనగిరి శంకర్ ఆకుల విజయ్ కుమార్ ఆకుల నారాయణ కరుపాకల ఒదెలు, పిట్టల రాజయ్య, సుంకరి చంద్రయ్య, గోసుకుల సమ్మయ, నోతి శ్రీనివాస్ సుమారు 20 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గోన శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చేతుల మీదుగా బి-ఫామ్ అందుకున్న కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్‌పూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చేతుల మీదుగా బి-ఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆశీర్వాదముతో నియోజకవర్గం, నియోజకవర్గ ప్రజల అభిమానముతో నన్ను గెలిపిస్తే శాసనసభలో ప్రజల కష్టసుఖాలలో పాల్గొని నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటు పడతానని వారు అన్నారు. మరొకసారి అవకాశం ఇచ్చి నాకు బి-ఫామ్ అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కడియం శ్రీహరి తెలిపారు

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

### - గౌతమి జూనియర్ కళాశాల డైరెక్టర్లు



**హసన్‌పర్తి, అక్టోబర్ 19, మనం న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని గౌతమి జూనియర్ కళాశాల డైరెక్టర్లు పునరుద్ఘాటించారు. గురువారం హసన్ పర్తి మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55 డివిజన్ రామారం జగతి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రెషర్స్ పార్టీ నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో కళాశాల డైరెక్టర్లు సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేస్తూ కాలంతో పోటీపడి చదవాలని అన్నారు. విద్యార్థులు సమయం వృధా చేయకుండా అహర్నిశలు శ్రమించి కష్టపడి చదివి మంచి భవిష్యత్తును సాధించుకోవడానికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు నృత్యాలతో పలువురిని ఆకట్టుకున్నారు .ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సందరాజు సంతోష్ కుమార్, మంతెన బిక్షపతి, గొట్టే లక్ష్మణ్, బండి పరశురాం, నల్ల ధనుంజయ, అంబీర శ్రీకాంత్ ,అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ పోటీలు

### అదే రోజు బహుమతుల ప్రధానం



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** సద్దుల బతుకమ్మ సందర్భంగా ఘన్‌పూర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బతుకమ్మ పోటీలు నిర్వహించడం జరుగుతుంది నిర్వాహకులు. అక్కినపల్లి అంజయ్య పెసర సారయ్య తెలిపారు ఈ సందర్భంగా మా గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు అద్దం పట్టేలా మరియు బతుకమ్మ యొక్క ఖ్యాతి నల్లమూర్ల వ్యాపించే విధంగా మన తెలంగాణ సాంప్రదాయాల ప్రతీక అయినటువంటి బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొనే మహిళలకు బతుకమ్మ పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేయబడును తొమ్మిది రోజులపాటు ఇంటిముందు బొడ్డెమ్మ వేసుకొని ఆడుతూ పాడుతూ బొడ్డెమ్మను చెరువులలో చేదబావులలో వేసిన తర్వాత మరుసటి రోజున ఎంగిలిపూల బతుకమ్మను ఆడుతారు తొమ్మిది రోజులపాటు బతుకమ్మను ఇండ్లలో పేర్చి ఊరి చివరలో ఉన్న వాగుల వద్ద చెరువుల వద్ద చెరువు కట్టల పైన తెలుగు సాంప్రదాయాన్ని ఉట్టి పడేవిధంగా ఆడుతూ ఉంటారు చివరి రోజు అయినా సద్దుల బతుకమ్మ పండుగ పెద్ద ఎత్తున తెలంగాణ ప్రాంతంలో నిర్వహిస్తారు అందులో భాగంగా స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలో చెరువు కట్ట వద్ద జరిగే బతకమ్మ పండుగలో బతుకమ్మ బహుమతుల్ని అందజేస్తామని వారు తెలిపారు ఇట్టి బహుమతులను స్థానిక వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాస్ దంపతులు వారి అమ్మానాన్నల జ్ఞాపకార్థం. పేరు మీద అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంజాల ప్రభాకర్, అంబటి కిషన్, రాజ్, మల్లేశం, గట్టు రమేష్, కోటి, దారం రాజు, చింతల్, గోలి రాజశేఖర్, డాబర్ రమేష్. ఎండి యాకుబు భాష. బోర్ వెల్ శేఖర్, చింతల్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో సైతం బిజెపి ప్రభుత్వమే



**నర్మెట్ట, అక్టోబర్ 19, మనం న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో బిజెపి ప్రభుత్వమే రానున్నదని ఆ దిశగా కార్యకర్తలు సైనికుల పని చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ వస్తే నీళ్ళు నియామకాలు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు వస్తాయని సకల జనుల సమ్మెతో, 1200 మంది విద్యార్థుల యువకుల బలిదానాలతో తెలంగాణ వచ్చిందని కానీ ఈరోజు యువత రోడ్డు పాలు కాగా కేసీఆర్ కుటుంబం రాజభోగాలు అనుభవిస్తున్నదని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలను అందలమెక్కిస్తోందని దీంతో పేదవానికి ఉచిత విద్య అందనీ ద్రాక్షగా మారిందని తెలిపారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకంలో కేంద్రం వాటా ఉన్నదని ప్రజలు గమనించాలని అన్నారు ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని వివరించాలని బిజెపిని గెలిపించి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేయాలని పిలుపునిచ్చారు. డబ్బులు సంచులతో నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలు గమనించాలని పువ్వు గుర్తుకు ఓటేసి బిజెపిని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు రాజు, మండల ఉపాధ్యక్షులు రాజబోయిన జహంగీర్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోల రాజు, కిసాన్ మోర్చా అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్, స్పోర్ట్స్ కన్వీనర్ సంపత్, దళిత మోర్చా అధ్యక్షుడు కొమురెల్లి, సోషల్ మీడియా మండల కన్వీనర్ మోహన్, భాష, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అవినాష్, మండల ప్రధాన కార్యదర్శి రంజిత్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కిరణ్, రాజు, ఆంజనేయులు, భూమయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కేవలం మాటల ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదు




**వరంగల్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** వరంగల్ లోని రామన్నపేట లో మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో నాయిని మాట్లాడుతూ ఈ నెల 21 నుండి వరంగల్ పశ్చిమలో రామన్నపేట 29 వ డివిజన్ నుండి పాదయాత్ర మొదలవుతుందని, బిఆర్ఎస్ పార్టీ అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టింది, బిఆర్ఎస్ ప్రభుత్వం మాటలకు తప్ప చేతలకు పనికి రాదు అభివృద్ధిలో కాని, కరంటు విషయంలో కాని, సంక్షేమ పథకాల విషయంలో కాని, వరద ముంపుకు గురై ఆర్ధికంగా నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవడంలో కాని పూర్తిగా విఫలమ యింది, పత్రికా ప్రకటనలు, శంఖుస్థాప నలకు తప్ప మరేవాటికి పనికి రారు, బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణా సంపదనంత దోచుకుతిన్నారు, బిజేపి బిఆర్ఎస్ పార్టీ రెండు పార్టీలు ఒక్కటే, బిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు ఒక్కటి కాకపోతే మరి ఇంతవరకు లిక్కర్ స్కాంలో కవితను ఎందుకు అరెస్ట్ చేయలేదు ? కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ కాజిపేట బస్టాండ్ ఇవ్వడం లేదు అంటూ ధర్నాలు చేసారు మరి మీరు అధికారంలోకి వచ్చి 9 న్నర ఏండ్లు దాటింది మరి మీరు ఏం చేసారు అని అడుగుతున్నా ? విభజన చట్టంలో పొందుపరచిన హామీలను అమలు చేయడంలో బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయ న్నారు. ఈ నెల 21 నుండి వరంగల్ పశ్చిమలో రామన్నపేట 29 వ డివిజన్ నుండి పాదయాత్ర మొదలవుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఈ పాదయాత్రలో ప్రజలు వివరించుతాం, సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటి స్కీం పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తాం, ప్రజలను చైతన్యపరుస్తాం ఆని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి చెందుతుంది. బడుగు బలహీన వర్గాలకుచ లాభం చేకూరుతుందని అన్నారు. డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, నాయిని లక్ష్మా రెడ్డి, కాంగ్రెస్ నాయకులూ చెన్నమల్లు, బంక సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి చెందిన 42 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక



**నర్సంపేట, అక్టోబర్ 19, మనం న్యూస్ :** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 42 మైనార్టీ కుటుంబాలు నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ లో చేరినవారిలో ఎస్కే యాకూబ్ పాషా, ఎండి మొహమ్మద్ పాషా, ఎస్కే సుభాన్ అలి, ఎస్కే రఫి, ఎస్కే కైసర్, ఎస్కే వహీద్, ఎస్కే చంద్ పాషా, ఎస్కే గౌస్, ఎస్కే రబ్బాని పాషా, ఎండి ఖాజా పాషా, ఎండి ఫాయాజ్, ఎండి అయ్యుబ్, ఎస్కే ఫిరోజ్, ఎండి ముస్తాక్, ఎండి రసూల్ భాయ్, ఎస్కే ఖాజా, ఎస్కే బోలేశ, ఎస్కే యాకూబ్ పాషా, ఎస్కే కైసర్, ఎస్కే సలీం, ఎస్కే యాకూబ్ పాషా, ఉస్మాన్, జావిద్, చోట ఉస్మాన్, బాబా, నిజాం రహీమ్, గౌస్, పయాజ్, విఠల్, శాన్వాజ్, ఖజ్మొనొడియల్, రహీమొద్దీన్, గౌస్ మొనొద్దిన్ పాషా, బాబా, రోమన్ ఉన్నారు. వీరిని12 వ వార్డు కౌన్సిలర్ ఎండి పాషా పార్టీలోనికి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, ముఖ్య నాయకులు గుంటి కిషన్, నల్ల మనోహర్ రెడ్డి, గోనెల యువరాజ్, 12 వ వార్డు మైనార్టీ కమ్యూనిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి బాబా, యువ నాయకులు ఎస్కే ఇర్ఫాన్, పట్టణ మైనార్టీ కమ్యూనిటీ ఉపాధ్యక్షులు ఎండి అఫ్జల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల వంట కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 19, మనం న్యూస్ :** పాఠశాల వంట కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటియూసీ అనుబంధ తెలంగాణ మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్,%ఎ% 80 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవికుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. వీరభద్రారం లో గురువారం కుడుముల సమ్మక్క అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వంట కార్మికుల పోరాటాలకు సిపిఐ పార్టీ ఎల్లవేళలా మద్దతుగా ఉంటుందని తెలియజేసినారు. పాఠశాలల్లో వంట కార్మికులుగా గత 22 సంవత్సరాలుగా వంటలు చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ, వంట కార్మికులు మాత్రం కేవలం 1000 రూపాయల వేతనంతో పనిచేస్తున్నారని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా ముఖ్యమంత్రి రూ. 2000/-అధనముగా పెంచుతూ రూపాయలు 3000/- అందిస్తామని 2022, ఫిబ్రవరిలో అసెంబ్లీలో ప్రకటించడం జరిగింది అన్నారు. ఆ తర్వాత జరిగిన పోరాటాలకు జీవో నెంబర్ 8 విడుదల చేయిస్తూ వేతనం అందిస్తాము అన్నారని, కానీ వేతనాలు నేటికీ కార్మికులకు అందలేదు అన్నారు. మరి కార్మికులు ఎలా వంటలు చేయాలో ప్రభుత్వమే ఆలోచించాలన్నారు. అది కాక 9,10 తరగతుల విద్యార్థులకు ఉచితంగానే వంట చేయడం జరుగుతుంది అన్నారు. అది కాక ప్రస్తుతం ముఖ్యమంత్రి అల్పాహారం అనే పథకాన్ని ఎలాంటి విధివిధానాలు లేకుండా, వంట కార్మికుల శ్రమ ప్రస్తావన లేకుండా ప్రకటించడం జరిగింది తెలిపారు. మరి అది తయారు చేయాలి అంటే రూపాయలు మూడు వేలు సరిపోతుందా అని వారు ప్రశ్నించారు. కనీస వేతనాలు రోజుకు రూపాయలు 500/- అందే విధంగా వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. దానితోపాటు మధ్యాహ్న భోజన వంట సరుకులు, కోడిగుడ్లు, గ్యాసులు, అలాగే అల్పాహారానికి సంబంధించిన వంట పాత్రలు, సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలని, అలా చేస్తేనే అల్పాహారం, అలాగే మధ్యాహ్న భోజనం వంటలు చేయడం జరుగుతుంది అన్నారు, అలా వీలుగాని పక్షంలో ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజనానికి రూపాయలు 25/- అందించాలని, అలాగే అల్పాహారానికి, ప్రతి విద్యార్థికి రూపాయలు 60/- అందించాలని, ఇలా అయితేనే సాధ్యమవుతుంది అని అన్నారు. దానితోపాటు వంట కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యంతో పాటు హెల్త్ కార్డులు, అందించాలని, యూనిఫామ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ సైతం కల్పించాలని కోరారు. అందుకే అన్ని రాజకీయ పార్టీలు పై అంశాన్ని వారి మ్యానిఫెస్టోలో పెట్టి వారి నిజాయితీని నిరూపించుకోవాలన్నారు, అనంతరం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ వెంకటాపురం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు కట్ల రాజు, గుమ్మెల్ల సరోజన, కుడుముల సమ్మక్క, కొక్కురు రాంబాబు, గంప భద్రమ్మ, అమ్మాజి, ఎలకం సావిత్రి, కొర్స లక్ష్మినరసమ్మ, రాధమ్మ, పెంటమ్మ, లక్ష్మి, జ్యోతి, నీలమ్మ, తిరుపతమ్మ, రమణ పాల్గొన్నారు.

# కడియం గెలుపుకై ఎస్సీ, ఎస్సీ ఉప కులాలు అహర్నిశలు శ్రమిస్తాం



**రఘునాథపల్లి, అక్టోబర్ 19, మనం న్యూస్ :** ఎస్సీ, ఎస్సీ ఉప కులాలు అంతా కలిసి స్టేషన్ఘన్పూర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తామని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ కనకం రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మంద రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఎస్సీ సామాజిక వర్గంతో పాటు, ఎస్సీ ఉప కులాల సైతం స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వెంటే ఉండి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకుంటామని అయన అన్నారు. స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే రాజయ్య సైతం కడియం శ్రీహరి గెలుపులో భాగస్వాములు అవుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వివిధ మండలాలకు చెందిన ఎస్సి సెల్ కోఆర్డినేటర్లు గడ్డమీద వెంకటస్వామి, ఆర్ సైదులు, తాటికాయల బాబు, చింత జోసెఫ్, మండల ఎస్సీ సెల్ చైర్మన్ ముక్క పరశురాములు, మాజీ సర్పంచులు అల్లిబిల్లి నరసయ్య గంధమల్ల నర్సింగ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఉనికిచర్ల టోల్ గేట్ ప్లాజా దగ్గర వాహనాల తనిఖీల్లో రూ 25 లక్షల నగదు పట్టివేత



**కాజీపేట, అక్టోబర్ 19, మనం న్యూస్ :** కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్ నేతృత్వంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి పత్రాలు లేకుండా వాహనంలో తరలిస్తున్న రూ 25 లక్షలను పోలీసులు పట్టుకున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.

# మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ మట్టెవాడ, అక్టోబర్ 19, మనం న్యూస్ :** వరంగల్ ఎంజిఎం వద్దనున్న శ్రీ గణేశ సుబ్రహ్మణ్య సహిత శ్రీ రాజరాజేశ్వరి దేవి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పురస్కరించుకొని నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట దేవాలయ కమిటీ, ముఖ్య నాయకులు ఉన్నారు.

### ఫార్మసిస్ట్‌ల సమస్యలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి,

# ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళతాాం

### -రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు హామీ



**వరంగల్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సమావేశం 19.10.2023 గురువారం రోజున వరంగల్, హన్మకొండ జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ కాన్ఫరెన్స్ హాలు నందు మధ్యాహ్నం 12. గం. లకు హనుమకొండ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హన్మకొండ, వరంగల్ జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బి సాంబశివ రావు, కె వెంకటరమణ హాజరై మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో ఫార్మసిస్టుల పాత్ర అతి కీలకమైనదని డాక్టర్ కు పేషెంట్ కి మధ్య వారధి లాంటి వారని కొనియాడారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఫార్మసిస్టులు తమ ప్రాణాలకు తెగించి వైద్య సేవలు అందించారని అన్నారు. ఫార్మసిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ మా వంతుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుచూ ఫార్మసిస్టులకు అభివృద్ధి చెందిన దేశాలలో మంచి గుర్తింపు, అత్యధిక వేతనాలు ఇస్తున్నారని, కానీ మన రాష్ట్రంలో ఫార్మసిస్టులకు ఎటువంటి గుర్తింపు ఇవ్వడం లేదని, ఫార్మసిస్ట్ అంటే ప్రాణ రక్షకుడని, కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రపంచంలోని కోట్లాదిమంది ప్రజలు కరోనా బారిన పడి విలవిలలాడుతా ఉంటే వ్యాక్సిన్లు తయారు చేసి లక్షలాది మంది ప్రాణాలను కాపాడిన ఘనత కేవలం ఫార్మసిస్టులకే దక్కుతుందని, మన ప్రభుత్వాలు కూడా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలంటే ఫార్మసిస్టుల సేవలు వినియోగించు కోవడం అత్యంత అవసరమన్నారు. రెగ్యులర్, కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్, వివిధ ఏజెన్సీల ద్వారా పనిచేస్తున్న ఫార్మసిస్టులందరి సమస్యలు ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఫార్మసీ ఆఫీసర్ ఫైల్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆఫీస్ లో సార్ టేబుల్ మీద ఉంధని వెంటనే ప్రభుత్వానికి పంపించడానికి కృషి చేస్తానని, ఫార్మసిస్టులకు మంచి వేతనాలు రావడానికి తెలంగాణ 2 వ పిఆర్‌సి కమిటీ కి మంచి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరుగుతుంది అని, రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న గ్రేడ్ వన్ ప్రమోషన్స్ అధికారులతో మాట్లాడి త్వరలోనే ఇప్పించడం జరుగుతుందని, ఫార్మసిస్టులకు విపరీతమైన పని భారం ఉన్నందున అట్టి పనిభారం తగ్గించుట గురించి ఉన్నాతాదికారులతో మాట్లాడుతానని చెప్పినారు.

రేషణలైజేషన్ జీఓ142 వల్ల ఫార్మసిస్టులకు కూడా తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రస్తుతం 9 జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ ఫార్మసీ స్టోర్లలో మాత్రమే ఫార్మసీ సూపర్వైజర్ పోస్టులు ఉన్నాయని మిగతా 29 జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయాల లోని ఫార్మసీ స్టోర్లలో ఫార్మసీ సూపర్వైజర్ పోస్టులు నియమించాలని, అన్ని జిల్లాల వ్యాక్సిన్ స్టోర్స్ లలో రాష్ట్ర వ్యాక్సిన్ స్టోర్స్ లో ఫార్మసిస్ట్ గ్రేడ్ వన్, ఫార్మసీ సూపర్వైజర్ పోస్టులు వెంటనే మంజూరు చేయడానికి ఉన్నతాధికారులకు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి పీహెచ్‌సీ లో ముగ్గురు ఫార్మసిస్టులు ఉండేలా అధికారులతో మాట్లాడతానని, పల్లె దవాఖానాలు, బస్తి దవాఖానాల్లో ఫార్మసిస్టులు లేకుండానే నడుస్తున్నాయని ఇది ఫార్మసీ చట్టాలకు విరుద్ధమని, ఫార్మసీ చట్టం 1948 సెక్షన్ 42, డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టం 1940 ని అమలు చేయుటకు ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్రంలోని ఫార్మసీలందరికీ విజ్ఞప్తి చేశారు. అలాగే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, వివిధ ఏజెన్సీలలో పనిచేస్తున్న ఫార్మసిస్టులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఇన్ సర్వీస్ ఫార్మసిస్టులకు డ్రగ్స్ ఇన్స్పెక్టర్స్, డ్రగ్స్ అనలిస్టుల పోస్ట్ లలో 30 శాతం వేయిటేజ్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. నూతన నోటిఫికేషన్ లో 750 ఫార్మసిస్ట్ ల పోస్ట్లు భర్తీ చేయాలని అలాగే ఇటీవల టెర్మినెట్ చేయబడిన ఫార్మసిస్టులందరినీ ఖాళీ పోస్ట్ లలో భర్తీ చేయాలని ప్రభుత్వ ఉన్నాతాదికారులకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మాజీ ఉపాధ్యక్షులు ఉప్పు భాస్కర్ రావు మాట్లాడుతూ తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ కు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, రాష్ట్రంలో ఫార్మసీ చట్టాల అమలుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలలో మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరారు.

ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ మెంబర్ డా రాపోలు సత్యనారాయణ మాట్లాడుచూ నిమ్స్ ఆసుపత్రి లో ఫార్మసీ డిపార్ట్మెంట్ ని వెంటనే నెలకొల్పాలని, ప్రతి నలభై పడకలకు ఒక ఫార్మసిస్టును ఉండేలా చూడాలని, అలాగే క్లినికల్ ఫార్మసీ విభాగాన్ని ఏర్పాటు చేసి డాక్టర్ ఆఫ్ ఫార్మసీ చేసిన నిపుణుల సేవలు వినియోగించుకోవాలని, ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఆయుష్ డిపార్ట్మెంట్ లో ఇంటర్ చదివిన వారికీ కాకుండా డిప్లొమా, బి ఫార్మసీ చేసిన వారికీ ఫార్మసిస్ట్ పోస్టుల్లో నియమించాలని ప్రభుత్వ ఉన్నాతాదికారులను కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నూతన అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు ని ఘనంగా సన్మానం చేసినారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడప వెంకట రమణ, కార్యదర్శి దేవంభట్ల ప్రకాష్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం అవినాష్, స్టేట్ ఇసి మెంబర్ టి సత్యం, హన్మకొండ జిల్లా కార్యదర్శి నార్ల వేణు, ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ వినోదర్, బి శ్రీనివాస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి జె సదయ్య, జనగాం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కె యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మమత, మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ బాబు రావు, సోములు, ఆరు జిల్లాల ఫార్మసిస్ట్స్ కమిటీ లీడర్స్ సుధాకర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, సుధాకర్, డి ప్రకాష్ రావు, కె సత్యం, వేణు, సూరయ్య, రంగారావు, సతీష్ కుమార్, కృపాకర్ రావు, పూర్ణచందర్, రాజేందర్, శ్వేత, నరేందర్ రెడ్డి, సుభాషిణి, రాంపాల్, ఉమా, రోజా, అరుణ, విద్యాసాగర్, కుమారస్వామి, అరుణ కుమారి, సాయికుమార్, సంతోష్, విజయ్, జ్యోతి, మాధవి, ఎన్ సుధాకర్, అజిత, జాన్సీ, విజయలక్ష్మి, స్వరూప, సతీష్, సులక్షణ, రాజేశ్వరి, సృజన, సుధారాణి, సరళ రాణి, అంజి, సదానందం, అనిల్, సునీత, రాంరెడ్డి, అందరు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా మద్యం బాటిళ్ళు స్వాధీనం




**వరంగల్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న సుమారు రెండు లక్షల ముప్పై రెండు వేల రూపాయల విలువైన 84 మద్యం బాటిళ్లతో పాటు మద్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని కూడా పోలీసులు స్వాదీనం చేసుకొని ఒక వ్యక్తిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఈ సంఘటన సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి వివరాలను వెల్లడిస్తూ గత అర్ధ రాత్రి ఉర్సు గుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద మీల్స్ కాలనీ వాహన తనిఖీలు నిర్వహిస్తున్న వేళ టిఎస్.04 ఎఫ్‌జి 6309 నంబర్ గల కారులో పోలీసులు తనిఖీ చేయగా కారులో పెద్ద భారీగా మద్యం సీసాలను గుర్తించిన పోలీసులు కారును నడుపుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన మొలగుండ్ల పార్థసారథి అనే వ్యక్తిని పోలీసులు విచారించిగా మద్యం సీసాలకు సంబందించి సరైన కారణాలు నిందితుడు తెలపకపోవడంతో మిల్స్ కాలనీ పోలీసులు కారులో అక్రమంగా మద్యం సీసాలను తరలిస్తున్న వ్యక్తితో పాటు, భారీ స్థాయిలో మద్యం సీసాలను విక్రయించినందుకు మద్యం వ్యాపారిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. తనిఖీల్లో మద్యం సీసాలను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ సురేష్, ఎస్ఐ డి రాజు, వెంకన్న, ఇంతేజార్‌గంజ్ ఎస్ఐ నవీన్ తోపాటు ఇతర పోలీస్ సిబ్బందిని డిసిపి అభినందించారు.

## నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల అవసరాలు, విద్యార్థుల ఉపాధి పై చర్చ

### -ఇష్టాగోష్టి చర్చ లో పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ టౌన్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో జాన్‌పాక ఇంపిరియల్ రిసార్ట్ లో జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గురువారం హాజరైనారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల అవసరాలు, విద్యార్థుల ఉపాధి, ఇతర అంశాలపై ఇష్టాగోష్టిగా వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఫుర్కాన్, ఎస్ఐఓ నాయకులు హాజరయ్యారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు



**వరంగల్ టౌన్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** వరంగల్ 39 వ డివిజన్ కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ యూత్ నాయకులు సుమారు 30 మంది బిఆర్ఎస్ యూత్ నాయకులు మంద సాగర్ ఆధ్వర్యంలో ఏఎస్ఎం కళాశాల వద్ద ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మమ్మద్ ఫిరోజ్, మహ్మద్ అఫ్రోజ్, మమ్మద్ అమీర్ పాషా, క్రాంతి, సాంబ ఆసిఫ్, షారు, రాకేష్, సాధిక్, సాయికుమార్, పూర్ణచందర్, హర్షిత్ సింగ్, అర్జున్ సింగ్, ఫణి, సన్నీ, రవి, రామకృష్ణ, రోహిత్, రాజకుమార్, శ్రావణ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే నరేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ కాపాడుకుంటానని అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వన మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో అభివృద్ధిలో తూర్పు నియోజకవర్గాన్ని ముందు ఉంచామని మరోమారు తనని గెలిపించి తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలిపాలి

### -మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి, అక్టోబర్ 19, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించాలని గురువారం పంచాయితీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బమ్మెర గ్రామ బీఆర్ఎస్ పార్టీ, యువజన నాయకులకు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు సానుకూలంగా ఉన్నారని, యువత సోషల్ మీడియా లో చురుకుగా పాల్గొంటున్నారని, ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలపాలని అన్నారు. బమ్మెర గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు జలగం నాగరాజు, జోగు కృష్ణ, వంగాల అశోక్, తోకల శోభన్, పులి రవి, చిదురాల మహేష్, రొడ్డ అరుణ్ పాల్గొన్నారు.

## బోధకాలు పై రక్త వైద్య పరీక్షలు



**లింగాల ఘనపురం, అక్టోబర్ 19, మనం న్యూస్ :** మండల కేంద్రంలో భోధకాలు పై వైద్య సిబ్బంది రక్త పరీక్షలు గురువారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురివి రక్త నమునాలను సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనియన్ అధికారి శ్యాంసుందర్, వైద్య సిబ్బంది శ్రీనివాస్, శివాజీ, ఏఎన్ఎం స్వరూప, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు

## వల్మిడిలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**పాలకుర్తి, అక్టోబర్ 19, మనం న్యూస్ :** మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుమారు 30 మంది నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రయ్య, ఉపాధ్యక్షులు సోమనారాయణ, మాజీ సర్పంచ్ రాములు, తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు, కార్యదర్శి నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లేష్, దేవేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సీపిని మర్యాదపూర్వకంగా కలిసిన మహబూబాబాద్ ఎస్పీ



**వరంగల్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పీగా నియమించబడిన సంగ్రామ్ సింగ్ జి పాటిల్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం ఇరువురు అధికారులు పలు అంశాలపై ముచ్చటించుకున్నారు.

# కిట్స్ కళాశాలలో రోడ్డు భద్రత పై అవగాహనా కార్యక్రమం



**వరంగల్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** కిట్స్ కళాశాలలో ఆదర్శ మారుతీ సుజుకి డ్రైవింగ్ స్కూల్, హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ అద్వర్యంలో రోడ్డు భద్రత అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ ఏసిపి ఎం భోజరాజు, హనుమకొండ ట్రాఫిక్ సీఐ ఎం సీత రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఏసిపి భోజరాజు, ఎం సీత రెడ్డి ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థిలో ఇలాంటి కార్యక్రమాలు అవసరం అని సూచించారు విద్యార్థులకు రోడ్డుపై భద్రత అవగాహనా, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, వితౌట్ డ్రైవింగ్ లైసెన్స్, ట్రిపిల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, వాహన పార్కింగ్ గురించి మొదలగు అంశాలను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా ఆదర్శ మారుతీ సుజుకి డ్రైవింగ్ స్కూల్ మేనేజర్ శ్యామ్ మాట్లాడుతూ రోడ్డుపై మనం ట్రాఫిక్ నిబంధనలను పాటించినప్పుడే రోడ్డు పైన మనకు భద్రత, భరోసా ఉంటుంది అన్నారు. మనం రోడ్లపైన వాహనం నడిపేటప్పుడు అజాగ్రత్తగా ఉండకుండా జాగ్రత్త వహించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించమని సూచించారు. కాలేజీ డీన్ శంకర్ మాట్లడుతూ ఇలాంటి కార్యకమాల వల్ల విద్యార్థులకు అవగాహనా కల్పించడం చాల అవసరం అని తెలిపారు. ఇలాంటి కార్యకమాలు మరెన్నో నిర్వహించాలి అని, ఆదర్శ మారుతీ సుజుకి డ్రైవింగ్ స్కూల్, వరంగల్ ట్రాఫిక్ విభాగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులతోపాటు ఎంవీఐ రవీందర్ రెడ్డి అసిస్టెంట్ డీన్ నర్సింహారావు, ఎన్సిసి ఇంచార్జ్ సతీష్ చంద్ర, ఆదర్శ డ్రైవింగ్ స్కూల్ మేనేజర్ శ్యామ్ తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేప పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్ టౌన్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వార్త ఆఫీస్ వద్ద ఓం శ్రీ చండీశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్, అమ్మవారి భక్తులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దుర్గా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**వరంగల్ పోచమ్మమైదాన్, ఆక్టోబర్ 19, మనం న్యూస్ :** దేవి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా దేశాయిపేట మున్నూరు కాపు సంఘ భవనంలో ఏర్పాటు అమ్మవారిని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ సమక్షంలో

# పార్టీలో చేరిన రేవూరి ప్రకాశ్ రెడ్డి

**-రాహుల్ గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన రేవూరి**

**-కలిసికట్టుగా పనిచేసి ఎన్నికల్లో విజయం సాధించాలని సూచించిన రాహుల్ గాంధీ**



**భూపాలపల్లి, అక్టోబర్ 19, మనం న్యూస్ :** సీనియర్ రాజకీయవేత్త, రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ లో చేరికతో పార్టీకి మరింత బలం చేకూరినట్లయింది. విద్యుత్ శాఖ అతిథి గృహం భూపాలపల్లిలో రాహుల్ గాంధీ ని రేవూరి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తనను పార్టీలోకి ఆహ్వానించడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు. రాజకీయ పునరేకీకరణలో భాగంగా అభివృద్దే ధ్యేయంగా, బీఆర్ఎస్ మోసపూరిత పాలనలో దగా పడిన తెలంగాణను విముక్తం చేయడానికి తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని రేవూరి స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబ పాలన నుంచి రాష్ట్రాన్ని విడిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని అన్నారు.

# ఎర్రబెల్లి ప్రదీప్ రావు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి



**వరంగల్ టౌన్, అక్టోబర్ 19, మనం న్యూస్ :** ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఎమ్మెల్యే నరేందర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు తెలంగాణ ఆల్ యూనివర్సిటీల ఇంఛార్జి కేయూ అరగంటి నాగరాజు గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రోజున ఎన్టీవీ ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పైన ప్రదీప్ రావు అగ్రవర్ణ అహంకార బుద్ధితోనే పరుష పదజాలాన్ని వాడి ఇష్టం వచ్చినట్టుగా తిట్టడాన్ని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం పూర్తిగా ఖండిస్తూ ఉంది బీసీల ఎదుగుదలను ఓర్చుకోలేక బీసీ అభ్యర్థిగా ఉన్నటువంటి నన్నపునేని నరేందర్ కి బీసీల అండదండలు ఉన్నాయని చెప్పి ప్రదీప్ రావు ఓడిపోతానని భయం పట్టుకొని తన యొక్క సహనాన్ని కోల్పోయి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడడం జరిగింది అన్నారు దాన్ని పూర్తిగా ఖండిస్తూ ప్రదీప్ రావు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తాఉంది లేనిపక్షంలో బీసీ ల సత్తా ఏందో బీసీల దమ్మేందో బీసీల పౌరుషమేంటో జరగబోయేటటువంటి ఎన్నికల్లో చూపిస్తామని హెచ్చరించడం జరిగింది. తూర్పు నియోజకవర్గంలో మీరు చేసేటటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటో మీరు చెప్పుకొని ప్రచారం చేసుకోవాలి గాని మీరు ఒక బీసీ బిడ్డ నన్నపునేని నరేందర్ అన్న తాను చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ఎన్టీవీ సమక్షంలో మాట్లాడుతుంటే మధ్యలో దూరి దురుసు ప్రవర్తన తోని నోటి దురుసుతోని తన ఇష్టానుసారంగా మాట్లాడడానికి రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఖండిస్తుంది క్షమాపణ చెప్పకపోతే బీసీ లమంత రాబోయే ఎన్నికల్లో రాజకీయంగా సమాధి కడతామని చెప్పి హెచ్చరించడం జరిగింది. ఈ తూర్పు నియోజకవర్గం బీసీల అడ్డని దాన్ని ఎవరు కూడా మార్చలేరని బీసీల సత్తా బీసీలు నిరూపిస్తారని బీసీ లో ఉన్నటువంటి సబండ వర్గాలు నన్నపనేని నరేందర్ అన్నకు అండగా నిలుస్తారని బీసీలతో పెట్టుకుంటే ఎవరినైనా రాజకీయంగా భూస్థాపితం చేస్తామని మండిపడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుధాగాని మధు గౌడ్, శ్రీకాంత్, సతీష్, ప్రణీత్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మహా అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్





**వరంగల్ మట్టెవాడ, అక్టోబర్ 19, మనం న్యూస్ :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గిర్మాజీపేట గుట్టకింద ప్రాంతంలో శ్రీ భవాని యూత్ డిజె లడ్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతాకుల అనిల్, సోమిశెట్టి ప్రవీణ్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, జారతి శ్రీను, యాకుబ్, భరత్, రజినేష్, గణేష్, హరీష్, సంతోష్, లక్కీ, మయూర్, ధనలక్ష్మి, శ్రీదేవి, అరుణ, సుజాత వాణి, రజిత తదితరులు మాజీ కార్పొరేటర్, అమ్మవారి భక్తులు ముఖ్య నాయకులు హాజరయ్యారు

# మీడియాను బుల్డోజ్ చేస్తున్నారు

**-వారం వ్యవధిలో ముగ్గురు జర్నలిస్టులపై కేసులు నమోదు**

**- కేసులపై పునర్ ఆలోచించక పోతే ఆందోళన తప్పదు**

**-పతనం ప్రారంభమైన వారే ఇలాంటి చర్యలకు ఒడిగడుతున్నారు**

**- టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు నగునూరు శేఖర్**



**కరీంనగర్, అక్టోబర్ 19 మనం న్యూస్ :** మీడియాను అణగదొక్కకపోతే, తమ ఉనికికే ప్రమాదమనే భావనలో పాలకులు ఉన్నారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్ అన్నారు. ఈ కారణంగానే రాజ్యాంగం ప్రజలకు కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ, దానితో ముడిపడి ఉన్న పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగే రోజులు వచ్చాయన్నారు. గురువారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో జరిగిన టియుడబ్ల్యూజే సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీడియాను అణచివేసే విధానాలు ప్రస్తుతం బుల్డోజర్ స్థాయికి పెరిగిపోయాయన్నారు. నాయకులు బలహీనులై, తమ పతనం ప్రారంభం అయ్యిందని ఎప్పుడు భావిస్తారో, అప్పుడు బుల్డోజర్ సంస్కృతి అమలు చేసేందుకు ముందుకు వస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత ఎన్నికల సమయంలో కరీంనగర్ జర్నలిస్టులు గతంలో ఎన్నడూ లేని విధంగా తీవ్ర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, ఎవరిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారో తెలియని దుస్థితి దాపురించిందన్నారు.

## పలువురి ముందస్తు బైండోవర్



**జగిత్యాల, అక్టోబర్ 21, మనం న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలంలోని ఆయా గ్రామాల వ్యక్తులను గురువారం ఇబ్రహీంపట్నం ఎస్ఐ ఉమా సాగర్ మండల తాహసిల్దార్ ప్రసాద్ ముందు బైండోవర్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీటర్లు, పలు కేసులలో ఉన్న నిందితులు, డీజే నిర్వాహకులను బైండోవర్ చేసి సొంత పూచికత్ పైన వదిలేశారు.

## ఇబ్రహింపట్నంలో అమ్మవారికి భోనాలు



**ఇబ్రహింపట్నం అక్టోబర్ (19) మనం న్యూస్:** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో గురువారం దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5వ రోజు సాయంత్రం అమ్మవారి కి మహిళలు భోనాలు సమర్పించారు. అనతరం ప్రత్యేక పుజలు నిర్వహించి మెక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేమురి లత, నాయకులు నేమురి సత్యనారాయణ ఉత్సవ కమిటీ సభ్యులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి గొప్పది

**-ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు**




**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 19 మనం న్యూస్ :** ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సాంస్కృతిక విభాగం , జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అధ్యాపకురాళ్లు, విద్యార్థినులు బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటల పాడుతూ ఆడారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ గారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి గొప్పదనీ, విద్యార్థులు మన సంస్కృతిని అధ్యయనం చేయాలనీ , ఇతర సంస్కృతులను గౌరవించాలన్నారు.ప్రపంచంలో పూలతో జరిగే పండుగలు అరుదనీ స్త్రీలు ప్రత్యేకంగా జరుపుకునే అద్భుతమైన పండుగనీ అన్నారు. ఎన్.ఎన్.ఎస్ సాంస్కృతిక విభాగం అధికారి వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ బతుకమ్మ పాటలలో ప్రాచీనం నుండి ఆధునికందాకా తెలంగాణ చరిత్ర,సంస్కృతి ఇమిడి ఉందన్నారు. బతుకమ్మ పాటలలో తెలంగాణ బతుకులు చిత్రించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి క్యాతం సత్యనారాయణ, సాంస్కృతిక విభాగం ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారి వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, ఆర్. గీత, కొడిముంజ సాగర్, చిలుక ప్రవళిక, ఎ. గౌతమి బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, దేవేందర్, తాజోద్దిన్, వాలంటీర్లు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.